

ఢిల్లీలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జగన్నాధపురం సర్పంచ్, కార్యదర్శి (వార్త మెయిన్‌లో)




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం । 18 । జూన్ । 2023 । పేజీలు : 6


# ధరణితో అపరిష్కృత భూ సమస్యలు పరిష్కారం

### భూ రికార్డుల్లో పేర్లు నమోదు
### వారి చెంతకు ప్రభుత్వ ఫలాలు
### పలు సమస్యలు పరిష్కరించిన ఖమ్మం కలెక్టర్



**ఖమ్మం, జూన్ 17(మనం బ్యూరో):** ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారి తనం, సురక్షితమైన, ప్రజలకు ఇబ్బంది లేని సేవలు అందించడానికి ధరణి పోర్టల్ రాష్ట్రంలో ప్రవేశపెట్టినారు. ధరణి పోర్టల్ లో ఖమ్మం జిల్లాలో భూ సంబంధిత విషయాల ప్రక్రియలో వేగవంతం, రైతుల భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుంది. ధరణితో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యలు పరిష్కరించబడుచున్నాయి. భూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఫలాలు అందనటువంటి వారికి ధరణి పోర్టల్ రాకతో సమస్య పరిష్కారమై, ప్రభుత్వ ఫలాలు వారికి దక్కుతున్నాయి. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామ సర్వేనెం.283, 284, 285, 286, 290, 291, 292 లు గ్రామ సముహి భూములు. అట్టి భూములను గత (50) సంవత్సరాలుగా గ్రామస్తులు ఎకరము/ఆర ఎకరము చొప్పున సాగు చేసుకుంటున్నారు. ఆ భూములకు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయకపోవడం చేత, ఏ విధమైన టైటిల్ లేనందున ప్రభుత్వం నుండి 2లో..

# గిరిజన సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత

### – తండాల్లో స్వయం పాలన
### – రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
### – రూ.1.40 కోట్ల విలువైన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన



**ఖమ్మం, జూన్ 17(మనం బ్యూరో) :** గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నదని, తండాలకు పంచాయతీల హోదాతో గిరిజనులకు పాలనాధికారం కల్పించిన ఘనత సిఎం కేసీఅర్ దేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా, దొనబండ, మంగ్య తండా, కెవి బంజర, మూలగూడెం గ్రామం, ఎన్ వి బంజర, రజబ్ అలీ నగర్ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి, ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు చొప్పున మొత్తం రూ.1.40 కోట్ల విలువైన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో గిరిజన మహిళలు తమ సంప్రదాయ నృత్యాలతో మంత్రి పువ్వాడకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రజబ్ అలీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, తండాలకు గ్రామ పంచాయతీ హోదా కల్పించి బంజారాల చిరకాల వాంఛను నెరవేర్చారని, దీనివల్ల తండాలను గిరిజనులే సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై పాలించుకుంటున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిని 37 గ్రామాలకు పెంచుకున్నామని, వాటిలో 20 తండాలను కొత్త గ్రామాలుగా మార్చి స్వయం పాలనా చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన తండాలలో రూ. 20 లక్షల చొప్పున నిధులతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలు అభివృద్ధికి బాటలు వేస్తాయని మంత్రి తెలిపారు. దేశంలోనే 2లో..

# ఆదివాసీల అభివృద్ధి ప్రధాత కేసీఆర్



### ఆదివాసీల గురించి ఆలోచించిన మహా నాయకుడు
### కేసీఆర్ వల్లే గిరిజనుల జీవితాల్లో మార్పు
### తండాలు గ్రామ పంచాయతీలుగా మార్పు
### గతంలో గిరిజన గ్రామాల్లో నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య సేవలు
### గిరిజనుల ఇబ్బందులు, రోగాలు దగ్గరగా చూశా
### గిరిజన దినోత్సవంలో ఎంపీ నామ నాగేశ్వరరావు



**భద్రాచలం, జూన్ 17(మనం న్యూస్) :** ఆదివాసీల గురించి ఆలోచించి, పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన మహా నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భద్రాచలం లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన గిరిజనోత్సవంలో ఎంపీ నామ మాట్లాడారు. గిరిజన, ఆదివాసీ ల సమగ్రాభివృద్ధికి కేసీఆర్ పెద్ద పీట వేశారని అన్నారు. తెలంగాణా వచ్చిన తర్వాత గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. వారి ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచే వినూత్న కార్యక్రమాలను చేపట్టారని అన్నారు గిరిజన తండాలు, గోండు గూడేలను , చెంచు పెంటలను 3146 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చిన అపర భగీరథుడు అని అన్నారు. వారి గ్రామ పంచాయతీ లను గిరిజనులే పాలించుకునేటట్లు చేశారని అన్నారు.ఎస్టీ ప్రత్యేక నిధిని ఏర్పాటు ఒక చరిత్ర అన్నారు. దశాబ్దాల పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపించిన ఘనుడని పేర్కొన్నారు. ఒకప్పుడు గిరిజన గూడెల్లో గిరిజనులు డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలతో మంచం పట్టి ఎంతో ఇబ్బంది పడేవారని, వారి దుస్థితిని తాను చాలా 2లో..

# గిరిజన సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

మరెక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బంజారాల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, హైద్రాబాద్ లో బంజారా లకు ఆత్మగౌరవం కల్పించే విధంగా ప్రభుత్వం బంజారా భవన్ నిర్మిస్తున్నదని, గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అడవి బిడ్డలైన బంజారాల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ప్రతి తండాకు రోడ్డు సదుపాయం ఏర్పడిందని, 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న గిరిజన కుటుంబాలకు ఉచిత విద్యుత్ అమలవుతోందని గుర్తు చేశారు. అన్నింటికి మించి గిరిజన బిడ్డలకు అధునాతన సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన అందాలనే తాపత్రయంతో కొత్తగా ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ సంకల్పంతో ప్రస్తుతం ప్రతి ఏటా సుమారు లక్ష మంది వరకు గిరిజన బిడ్డలు ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆరు శాతానికి పరిమితమైన గిరిజన రిజర్వేషన్ ను జనాభా ప్రాతిపదికన పది శాతానికి పెంచిన ఫలితంగా విద్యా, ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. అన్నింటికీ మించి గిరిజన తండాల్లోని ప్రతి గుడిసె, ప్రతి ఇంటికి ప్రభుత్వం కుళాయిల బిగించి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందిస్తోందని, దీనివల్ల అడవి బిడ్డలకు విష జ్వరాలు, అనారోగ్యాల బారిన పడే పరిస్థితి దూరమయ్యిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు నేరుగా నెలనెల నిధులు మంజూరు చేస్తూ మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకునే సౌలభ్యం కలిగిందన్నారు. నేడు గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయని, గ్రామాల్లో



రోడ్లు, మంచినీరు, విద్యుత్, ప్రాథమిక విద్యా, ప్రాథమిక ఆరోగ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. నేడు గ్రామాలు పట్టణాలతో అభివృద్ధితో పోటీపడుతున్నాయని, అభివృద్ధి చెందిన గ్రామ పంచాయతీలను కేంద్ర ప్రభుత్వమే గుర్తించి అవార్డులు అందజేస్తున్న స్థాయికి మన గ్రామాలు ఎదిగాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అత్యధిక నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు, గ్రామ గ్రామాన వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేసిందన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాలలో సైతం రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. అనంతరం గిరి వికాస్ పథకం ద్వారా రైతులకు వంద శాతం సబ్సిడీతో మోటార్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, పీఆర్ ఇఇ కెవికె శ్రీనివాస్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కరించేందుకే వస్తున్నా..

**– విద్యుత్, తాగు నీటి సమస్యలు త్వరిత గతిన పరిష్కరించాలి**

**– అధికారులు అలెర్ట్ గా ఉండాలి : డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**మరిపెడ, జూన్ 17(మనం న్యూస్):** గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు, ప్రజల అత్యవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు అధికారులను తీసుకుని వస్తున్నా అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ స్పష్టం చేశారు. ప్రజా సేవకు తమ కుటుంబం అంకిత భావంతో పని చేస్తోందని, తన కుమార్తె ఎంపీగా, తాను ఎమ్మెల్యేగా, తన కుమారుడు ఆపదలో ఉన్నవారికి చేయూతగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నా మన్నారు. కావాలని పని గట్టుకుని కొంత మంది తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి వాటికి రెడ్యానాయక్ భయపడడని, 43ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటు పోట్లు, నిందలు భరించానని, తన నిజాయితీ, పట్టుదల, పనితనం నచ్చి, మెచ్చి ప్రజలు తనని ఆదరిస్తున్నా రన్నారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని వీరారం, దంటకుంట తండా, బాల్యతండా గ్రామ పంచాయతీల పరిధిలో పలు అభివద్ధి కార్యక్రమాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పల్లెలను అభివృద్ధి చేసుకున్నామని, అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. గ్రామాలు సైతం పట్టణాల రీతిలో అభివృద్ధి చెందుతున్నాయంటే అది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పతనమే అన్నారు. కరోనా సంక్షోభం వల్ల మధ్యలో రెండేళ్లు అభివద్ధి పనులు నిలిచాయన్నారు. నిరుపేదలకు అండగా నిలిచేందుకు వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వ బీఆర్ఎస్ అన్నారు. దళిత వర్గాల ఆర్థిక ప్రగతికి దళిత బంధు, బీసీ వర్గాలకు ప్రొత్సాహకంగా రూ. లక్ష, వికలాంగులకు చేయూతనిచ్చేందుకు పెన్షన్ రూ.3000వేల నుంచి రూ.4వేలకు పెంచామన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలు తనవెంటే ఉన్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా క్షేత్రంలో అప్రమత్తంగా ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో నెలకొని ఉన్న తాగునీటి, విద్యుత్ సమస్యలు వెను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునేది లేదని, వారికి ఎల్లవేళలా ప్రజా



ప్రతినిధులు, అధికారులు అందుబాటులో ఉండాల్సిందే అన్నారు. మరో మారు డోర్నకల్ గడ్డ మీద రెడ్యానాయక్ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నిరుపేదలకు, ఇళ్లు లేని వారికి డబుల్ ఇళ్లు అందించారు. అదే విధంగా దళిత వర్గాల్లో వెనుబడి ఉన్న వారిలో కొంత మందికి దళిత బంధు అందేలా చూస్తానన్నారు. మండుటెండల్లో మీకోసమే నెల రోజులుగా తిరుగుతున్నానని, సమస్యలు ఉంటే తెలపాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో భారాసా జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, ఆయూబ్ పాషా, కుడితి మహేందర్ రెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్, వీరారం సర్పంచ్ పద్మ హరినాయక్, దంటకుంట తండా సర్పంచ్ భరత్ కుమార్, ఉప సర్పంచ్ కోమి రాజు, బాల్యతండా సర్పంచ్ జర్పుల పద్మ, మాజీ సర్పంచ్ దుస్స నర్సయ్య, వీరారం గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిడాల మునేష్, దంటకుంట తండ అధ్యక్షుడు చోక్లా, ఎంపీటీసీ అజ్మీర జిక్కి నారాయణ, బాల్య తండ పార్టీ అధ్యక్షుడు పాప నాయక్, బీఆర్ఎస్ నాయకులు భూక్య వెంకన్న, బానోత్ పాండు, వస్రాం నాయక్, బోజ్యా, బాదావత్ వెంకన్న, జెమిని, భూక్య ప్రవీన్, శ్రీనివాస్, వీరన్న, పట్ల వంశీ, పీఏసీఎస్ డైరెక్టర్ హరి నాయక్, ఎంపీడీవో ధన్సింగ్, తహసీల్దార్ రాంప్రసాద్, మిషన్ భగీరథ ఏఈ రాజేష్, విద్యుత్ ఏఈ, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ధరణితో అపరిష్కృత

(మొదటి పేజీ తరువాయి)

రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర లబ్ది ఏమి ఈ రైతులు పొందడం లేదు. ఇట్టి విషయం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దష్టికి రాగా, ఈ సమస్యను ''బల్క్ ఇష్యూ''లో చేర్చి ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా ఆదేశించారు. అట్టి ఆదేశాల ప్రకారము (117) మంది రైతులకు 81.25 ఎకరాలకు అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేసి వారందరి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో చేర్చుట వలన, ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ వంటి అన్ని లబ్ధి ఫలాలు పొందేందుకు వీలుకలిగినది. రైతులకు ఈ ధరణి పోర్టల్ ద్వారానే న్యాయం కలిగిందని, ధరణితోనే సాగులో వున్న భూములకు హక్కులు పొందగలిగామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇలాగే ఇదే ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో 1974 సంవత్సరములో (130) సభ్యులతో హరిజన /లంబాడ ఫామింగ్ కో ఆపరేటీవ్ సొసైటి ఏర్పాటు చేసియున్నారు. సొసైటీ సభ్యులు సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు గాను 150 ఎకరాలు అసైన్మెంట్ పట్టాను అప్పటి మధిర తహశీల్దారు ఇచ్చియున్నారు. కమిటి అట్టి భూమిని సభ్యులు 0.20 గుంటల చొప్పున పంచుకొని వ్యవసాయం చేస్తున్నారు. లబ్ధిదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల యందు నమోదు కాకపోవడం చేత ప్రభుత్వం నుండి వచ్చే రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర ఫలాలు లబ్ధి పొందలేకపోయారు. ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సమస్యను బల్క్ ఇష్యూగా గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. 56 ఎకరాలకు గాను (123) మంది సొసైటీ సభ్యులకు అసైన్మెంట్ పట్టాలను మంజూరు చేయడం జరిగినది. లబ్ధిదారులకు ఈ-పాస్పుస్తకాలు వచ్చాయి. 50 సంవత్సరాల నుండి పెండింగ్ వున్న సమస్యకు ధరణి పోర్టల్తో పరిష్కారం లభించింది. రైతులు ఈ ధరణి ద్వారానే తమకు పట్టాలు వచ్చినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఎర్రుపాలెం మండలం ఆయ్యవారిగూడెం, జమలాపురం గ్రామ రైతుల బల్క్ ఇష్యూను పరిష్కరించి రైతులకు భూమిహక్కు పత్రాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి అందజేశారు. దరణి పోర్టల్తో భూ సమస్యకు మార్గం సుగుమయి, అన్ని ప్రయోజనాలకు అర్హులు కావడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆదివాసీల అభివృద్ధి ప్రధాత కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరగా చూశానని అన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు అందించిన విషయాన్ని నామ గుర్తు చేశారు. ఈ 9 ఏళ్లలో సీఎం కేసీఆర్ చేసిన అద్భుత ప్రగతిని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి ఒక్క తెలంగాణా లోనే జరిగిందని అన్నారు. =ఐ మొండి కేంద్ర ప్రభుత్వంకేంద్రంలో మొండి ప్రభుత్వం ఉందని, ఏ విషయంలోనూ తెలంగాణా కు సహకరించ కుండా నిత్యం రాష్ట్రంపై కుట్రలు చేస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు. దుర్మార్గపు కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగట్టి, ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యానా లో ఆ రెండు పార్టీలు ఏనాడు రైతుల గురించి ఆలోచించలేదని నామ ధ్వజమెత్తారు. ఎవరెన్ని కుట్రలు, మోసపు మాటలు చెప్పినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని, సీఎం అయ్యేది కేసీఆర్ మాత్రమేనని నామ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో కేసీఆర్ కు మరింత అండగా ఉండాలని నామ అన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన గిరిజన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత, గిరిజన సాంప్రదాయ కళాకారుదు శకినం రామచంద్రయ్య ను శాలువా, మెమెంటోతో సన్మానించారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ బండి పార్థసారధి రెడ్డి , ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు , ఎమ్మెల్సీ తాతా మధు , ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు దిండిగాల రాజేందర్, జిల్లా కలెక్టర్ దురెసెట్టి అనుదీప్,ఐటీడీఏ పీవో గౌతమ్ , భద్రాచలం ఏఎస్పీ ఫంకజ్, డీఎఫ్ఓ రంజిత్, పద్మశ్రీ అవార్డు గ్రహీత శకినం రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి, జూన్ 17(మనం న్యూస్) :** ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిరుమలా పురం తండా గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ నిర్మాణానికి



ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందన్నారు. గ్రామ సీమలన్నీ పల్లె ప్రకృతి వనాలు, ప్రతి ఇంటా బయట పచ్చని మొక్కలు, రైతు వేదికలు, స్మశాన వాటికలు, మిషన్ భగీరథ మిషన్, కాకతీయ పథకంతో చెరువులన్నీ జలకలను సంతరించు కున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో కే జమలారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మాయ్య, గ్రామ సర్పంచ్ భూక్య సీతమ్మ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, పైనంపల్లి ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య, నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాంధవుడిగా సుస్థిర స్థానం సాధించిన కేసీఆర్

## --సాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

## –ఘనంగా గిరిజన సంక్షేమ శాఖ ఉత్సవాలు –పంచాయతీ భవనాల పైలాన్ ఆవిష్కరణ



**కారేపల్లి, జూన్17 (మనం న్యూస్):** ఉద్యమ సారథిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ స్వయం పాలనే లక్ష్యంగా చేపట్టిన అనేక పథకాలతో గిరిజన బాంధవుడిగా గిరిజన మనసులో సుస్థిర స్థానాన్ని కైవసం చేసుకున్నారని వైరా శాసనసభ్యులు లావణ్య రాములు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం కారేపల్లి లోని ఘనంగా గిరిజన సంక్షేమ సంబరాలు నిర్వహించారు. మండలంలోని 16 నూతన పంచాయతీ కార్యాలయాల భవనాలు మంజూరు కావడంతో వాటికి సంబంధించిన పైలాన్ ను కారేపల్లిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా లక్ష్మీ నరసింహ గార్డెన్ కు చేరుకుని మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గిరిజనుల జీవితంలో గణనీయమైన మార్పు చోటుచేసుకుందని వారి ఆచార వ్యవహారాలను, సంస్కృతి సాంప్రదాయాలు గౌరవిస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేశారన్నారు 2014 నుంచి రాష్ట్రంలో గిరిజనులకు స్వర్ణ యుగం నడుస్తున్నదని అంటే అతిశయోక్తి కాదన్నారు. పోడు పట్టాలు ఇచ్చే కార్యక్రమం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను ఆరు శాతం నుండి 12 శాతానికి పెంచడం వంటి విప్లవాత్మక నిర్ణయాల ద్వారా విద్యా ఉద్యోగ రంగాలలో గణనీయమైన మార్పుకు నాంది పలికారన్నారు. 500 జనాభా పైబడిన అన్ని గిరిజన తండాలను, గోండు గుడేలాను 3146 గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి తమ రాజ్యంలో తమ పాలన కావాలి అనుకున్న గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రత్యేక ప్రగతి నిధి చట్టం రూపొందించి 2014 నుంచి నేటి వరకు సుమారు 53 వేల కోట్ల రూపాయల గిరిజనుల సంక్షేమం అభ్యున్నతి కొరకు ఖర్చు చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మద్యం షాపుల లైసెన్సులలో ఎస్టీలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో మంది గిరిజనులకు చేయూత లభించింది అన్నారు. గిరిజనుల కోసం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాలు, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం, కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతి, కళ్యాణ లక్ష్మి పథకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం, కార్పొరేట్ కళాశాల పథకం, న్యాయవాద పట్టబదులకు ఉచిత శిక్షణ, ట్రై కార్, గ్రామీణ రవాణా, గుడుంబా పునరావాస పథకం, ఉచిత సబ్సిడీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు గిరిజనుల కోసం ఏర్పాటు చేసి నిరంతరం వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. రాబోయే కాలంలో సైతం గిరిజనులతో పాటు రాష్ట్ర ప్రజలందరికి ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అందాలంటే కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. కాగా పైలాన్ ఆవిష్కరణకు ముందు చింతూరు ప్రాంతం నుంచి వచ్చిన ఆదివాసిలు చేసిన గిరిజన కొమ్ము కోయ నృత్యం ఆకట్టుకుంది. పైలాన్ ఆవిష్కరణ అనంతరం గిరిజన కొమ్ము నృత్యాలు చేసుకుంటూ డప్పు మేళాలతో అభివాదం చేసుకుంటూ ర్యాలీగా సభ ప్రాంగణానికి ఎమ్మెల్యే చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ ఆదేర్ల స్రవంతి, ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచులు మౌనిక, పద్మ, సుజాతబన్సీలాల్, కురసం సత్యనారాయణ, నాయకులు వీరన్న, సత్యనారాయణ, పిచ్చయ్య, ఏటిడబ్ల్యుఓ తిరుమలరావు, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ తహాసిల్దార్ లక్ష్మి, ఆర్ ఐ సామినేని నరసింహారావు, ఎర్రబెల్లి రఘు, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సర్వ అభివృద్ధి కోసమే ప్రభుత్వం కృషి : ఎంపీపీ



**తిరుమలయపాలెం, జూన్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం: గిరిజనుల సర్వాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ శతాబ్ది ఉత్సవంలో భాగంగా ఈరోజు గిరిజన దినోత్సవాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి గిరిజన అధికారులైన ఎంపీడీవో జయరామ్ నాయక్, కి ఎంపిఓ రాజేశ్వరి, కి వైద్యాధికారి వసుంధర, వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ₹ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం గిరిజన గ్రామీణ అభివృద్ధి కోసం గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని, ఉద్యోగ,విధ్యలో గిరిజనులకు 10% రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, గిరిజనుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి గిరిజన తండాలను ఏర్పాటు చేసి నూతన గ్రామ పంచాయతీ కార్యలయాన్నీ నిర్మిస్తుందని అన్నారు.పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ప్రతి గిరిజన గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాణోత్ జయరాం నాయక్, తాసిల్దార్ డీ పుల్లయ్య,ఎంపీఓ రాజేశ్వరి, సుబ్లేడు వైద్యాధికారి వసుంధర, ఆర్ అండ్ బి అధికారి శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్,ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుగ్గీళ్ళ అంబేద్కర్ , కోక్కీరేణీ ఉపసర్పంచ్ సిరి గద్దె ఉపేందర్, నర్సింహారావు, ఇసి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, భద్ర, ఇస్లవత. కోటి, మోహన్, జగదీష్, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన 'పాటకు పట్టాభిషేకం'



**ఖమ్మం, జూన్ 17(మనం న్యూస్):** పుస్తక మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ పై నిర్వహించిన పాటకుపట్టాభిషేకం కార్యక్రమం అందరిని అలరించింది. జిల్లాకు చెందిన ప్రముఖ గాయని గాయకులు తమ చక్కనైన గాత్రంతో చక్కటి పాటలను పాడి రంజింప చేశారు. తొలుత జేవివి సీనియర్ నాయకులు కె.ఎల్ కాంతారావు రచించిన అమ్మఒడి పుస్తకాన్ని జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, తెలంగాణ బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్ ఆవిష్కరించారు. అనంతరం సుమన్ చక్రవర్తి మాట్లాడుతూ పాటకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,దీని ద్వారా చైతన్యవంతమైన వారు ఎందరో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్, బాలసాహితీ వేత్త సయ్యద్ షఫీ, ప్రముఖ గాయకులు రౌతు రవి, కమెడియన్ మొగిలి గుణకర్, గాయకులు మనోరమ, వనం తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తిరుమలాయపాలెం, జూన్ 17 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం సబ్ స్టేషన్ సెక్షన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలదని ఏఈ బి. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.తిరుమలాయపాలెం సెక్షన్ 33కేవీ ఫిడర్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగించి మరమ్మతులు నిర్వహిస్తున్నామని,ఆదివారం ఉదయం 6:30 నుండి, మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని ఏఈ రవికుమార్ కోరారు.

# ఉప్పల శ్రీ రామచంద్ర మూర్తి ప్రధాన వ్యవస్థాపక ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం



**ఎర్రుపాలెం, జూన్ 17(మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం జమలాపురం నందు శనివారాన్ని పురస్కరించుకొని ఉదయం 5 –00 గంటలకు సర్వాంగ అభిషేకం, అనంతరం భక్తులు ప్రత్యేక పూజా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11 –00 కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఉప్పల శ్రీరామచంద్రమూర్తి వ్యవస్థాపక ధర్మకర్తగా ప్రమాణస్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం ధర్మకర్త మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని, దేవాలయం భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు బి. శ్రీనివాస్, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఉప్పల జయదేవ శర్మ, మాజీ జడ్పిటిసి అంకసాల శ్రీనివాసరావు , మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ అంకిరెడ్డి , పత్రికా విలేకరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా పథకాలు

**సత్తుపల్లి టౌన్, జూన్ 17 (మనం న్యూస్):** ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదివాసీలు గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా పథకాలను ప్రవేశపెట్టారని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లి మండలం పార్ధసారథిపురం గ్రామంలో ఆదివాసీల సమక్షంలో గిరిజన సంక్షేమ దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన కమ్యూనిటీ హాల్, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి గ్రామ ఆదివాసీలు ఆదివాసి నృత్యాలతో కోలాటాలతో డీజే పాటలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలోని గిరిజన సర్పంచ్లను సన్మానించి గిరిజన సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి
### --మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా



**కారేపల్లి, జూన్17 (మనం న్యూస్):** ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పలువురు గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన హాళావత్ సాయికిరణ్(23) వ్యక్తిగత పనిమీద గార్ల వెళ్తున్నాడు. ఈ క్రమంలో కారేపల్లి గ్రామం శివారైనా సంత మూలములుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొన్నారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాయికిరణ్ ను తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం ఆంబులెన్స్ లో ఖమ్మం వైద్యశాలకు తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందాడు. దీంతో సాయంత్రం కారేపల్లిలోని ప్రమాదానికి కారణమైన జ్యోతి చికెన్ దుకాణం ముందు సాయికిరణ్ మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నా చేశారు. సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై రామారావు తో పాటు పలు పార్టీల నాయకులు ధర్నా చేస్తే సమస్యకు పరిష్కారం లభించదని నచ్చ చెప్పడంతో కుటుంబ సభ్యులు ధర్నాని విరమించారు. కారేపల్లి ఎస్సై రామారావు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

## సుంకర సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన బి.వెంకట్



**వైరా, జూన్ 17(మనం న్యూస్ ):** సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. సుంకర సుధాకర్ తనయుడు సుంకర శ్రీహర్ష జూన్ 7వ తేదీన గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈ సందర్భంగా శనివారం సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ వైరా మండలం కొష్టాల గ్రామంలోని సుంకర సుధాకర్ స్వగృహానికి వచ్చి పరామర్శించారు.అతనికి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చిన్న వయస్సులోనే సుంకర శ్రీహర్ష మరణించడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు, వైరా మాజీ ఎంపిపి బొంతు సమత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితుల కోసం కదిలొచ్చిన రక్తదాతలు
### --- ఘనంగా సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్త శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ





**ఖమ్మం రూరల్, జూన్ 17(మనం న్యూస్):** మండలంలోని సత్యనారాయణ పురంలో టిసివి ఫంక్షన్ హాల్ నందు గూడ సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా రక్త శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ కేక్ కట్ చేసి సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తలసేమియా బాధితుల కోసం కదిలొచ్చిన రక్తదాతలు 100 మంది పైగా రక్తదానం చేయడం కొరకు ముందుకు వచ్చారు రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు అదేవిధంగా రక్తదానం చేసిన వారిని ఎమ్మెల్యే కందాళ అభినందించారు... ఈ సందర్భంగా గూడ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అందరు బాగుండాలి అందులో నేనుండాలి అనే మాట ఆరోగ్యమే మహాభాగ్యము.మనిషికి ఏమిటి ఉన్నా , ఎన్ని ఉన్నా ఆరోగ్యముగా లేకపోతే ఎందుకు పనికిరాడు . ఆరోగ్యము గా ఉంటే అడివిలోనైనా బ్రతికేయగలడు . మనిషికే కాదు ప్రపంచములో ప్రతిజీవికి ఇదే సూత్రము జీవన మనుగడలో ముఖ్యమైనది . మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి . ఏ రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఉపాధ్యక్షులు వెంపటి రవి పిఎసిఎస్ చైర్మన్ ఆర్ఎస్ఎస్ వెంకన్న మారెమ్మ గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు కొప్పుల ఆంజనేయులు ముత్యం కృష్ణారావు కరుణాకర్ రెడ్డి మై బెల్లి నారపాటి రమేష్ మేకల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు...

## సీఎం కేసీఆర్ పాలనలోనే గిరిజన తండాల్లో అద్భుతమైన అభివృద్ధి : ఎమ్మెల్యే సండ్ర





**కల్లూరు టౌన్ జూన్ 17(మనం న్యూస్) :** కల్లూరు మండలం, ఓబుల్ రావు బంజార లో గిరిజన దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలు, గ్రామస్తులు, బాలలు ఎమ్మెల్యే సండ్ర కి సాంప్రదాయ వస్త్ర దారణతో, బతుకమ్మలతో, కోలాట నృత్యాలతో, పూల జల్లులతో ఎదురెల్లి జయహో కేసీఆర్, జయహో కేటీఆర్, జయహో సండ్ర, జయ జయహో తెలంగాణ, బీఅర్ఎస్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ఓరెత్తిస్తో సాదర స్వాగతం పలికారు.బంజారా మహిళలు కాళ్ళకు గజ్జలు కట్టుకొని, ఆటపాటలతో ఊరంతా మామిడి తోరణాలతో కొబ్బరి ఆకులతో అలంకరించగా పండగలా గ్రామంలో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. లంబాడీల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూశతాబ్ద కాలంలో జరగని గిరిజనుల అభివృద్ధిని దశాబ్ది కాలంలో చేసి చూపించిన గొప్ప మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అందుకు నిలువెత్తు సాక్ష్యం తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే నని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన సంక్షేమ దినోత్సవం వేడుకలను కల్లూరు మండలం ఓబులరావు బంజర్ గ్రామంలో బంజారా వాసుల సమక్షంలో బంజారా సంస్కృతిని తెలుపుతూ గిరిజన దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపు కోవడం సంతోషదాయకం అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా అణచివేతకు, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన గిరిజనులు, ఆదివాసీలను ఇతర సామాజిక వర్గాలతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందనీ, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే తండాల్లో నవశకం వచ్చిందని అన్నారు. ఈ రోజు సమాజంలో గిరిజన తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నాయని ఇంతటి అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్ కి యావత్ గిరిజన సమాజం బాసటగా నిలవాలని కాంక్షించారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో బి. రవికుమార్, ఏ ఒ రూపా ఇతర అధికారులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీపీ బీరవల్లి రఘు, జెడ్పీటిసి కట్టా అజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స జిల్లా కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు మరియు సర్పంచ్ భూక్యా మాన్సింగ్, సర్పంచ్ లు రావి సూర్య నారాయణ, గంగవరపు శ్రీనివాసరావు,.బీఅర్ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, ఎంపిటిసి వైకంటి పద్మావతి హరిబాబు, బీఅర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు యరమల సత్యనారాయణ రెడ్డి, సరాబు వేంకటేశ్వర రావు, భూక్యా రామునాయక్, కట్టా అర్లప్ప, తడికమళ్ల శామెలు, కెళొత్ కృష్ణ నాయక్, మోదుగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ భాణోత్ భద్యా, ఐలూరి నాగిరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వల్లంకొండ వెంకట్రామయ్యకి టిడిపి శ్రేణులు ఘన నివాళి



**మధిర,జూన్17(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం, గోవిందాపురం గ్రామంలో శనివారం అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి రాష్ట బి.సి.కార్పోరేషన్ మాజీ చైర్మన్ వల్లంకొండ వెంకట్రామయ్య కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు ఘన నివాళి అర్పించి, ఆయన భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ పతాకం కప్పి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వెంకట్రామయ్య కుటుంబానికి సంతాపం, సానుభూతి తెలిపారు. బోనకల్లు పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన సంతాప సమావేశం జరిగింది. వెంకట్రామయ్య నిబద్ధతగల తెలుగుదేశం నాయకుడని, పార్టీ ఆవిర్భావం మొదలు తుదిశ్వాస విడిచే వరకు పార్టీ వెన్నంటివుండి తన సేవలందించారని, బి.సి. కార్పోరేషన్ చైర్మన్ గా ఏ విధమైన అవినీతి మచ్చ లేకుండా పనిచేసి బి.సి.వర్గాల అభిమానం చూరగొన్నారని, ఆయన మృతి బాధాకరమని, పార్టీకి తీరని లోటని డా.రామనాథం కొనియాడారు. కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజాభిమానం చూరగొన్న గొప్పనాయకుడు వెంకట్రామయ్య ని కోల్పోవడం పార్టీకి తీరని నష్టమని పేర్కొంటూ కుటుంసభ్యులకు సానుభూతి తెలిపారు. దివంగత వెంకట్రామయ్యకి నివాళులు అర్పించిన వారిలో, రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, వేమూరి సునీల్, మధిర పట్టణ పార్టీ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మధిర, చింతకాని పార్టీ మండల అధ్యక్షులు మార్నీడి పుల్లారావు, నున్నా తాజుద్దీన్, నాయకులు వంగాల రామకోటి, మైనీడి జగన్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ వైద్యులు శంకర్ ను పరామర్శించిన సిపిఎం నేతలు

**తిరుమలాయపాలెం జూన్ 17 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు కటకం శంకర్ బుధవారం రాత్రి సాయంత్రం ఐదు గంటల సమయంలో పిండిప్రోలు గ్రామం నుండి తన ద్విచక్ర వెహికల్ తో ఖమ్మం వెళ్తుండగా ఖమ్మం రూరల్ మండలం బైపాస్ పెట్రోల్ బంక్ సమీపంలోకి వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న కారు ఢీకొనటంతో తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి అనంతరం సికింద్రాబాద్ యశోద ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్న డాక్టర్ శంకర్ ను గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ అక్కినపల్లి కృష్ణ పిండి ప్రోలు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్ మాజీ కార్యదర్శి రామన బోయిన రవి తిరుమలయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు పిండిప్రోలు ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పప్పుల ప్రసాద్ ముదిరాజ్ సంఘం పాలే డివిజన్ నాయకులు పిట్టల పాపారావు దొండేటి నిర్మల్ రావు క్షతగాత్రున్ని పరామర్శించి కల్పించారు

# ఆయిల్ దిగుమతుల సుంకాన్ని పెంచాలి

## – కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి హరీష్ రావును కలిసిన ఆయిల్ ఫామ్ రైతులు



**దమ్మపేట, జూన్ 17(మనం న్యూస్):** దమ్మపేట మండలం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూనె ధరలపై సుంకాన్ని పెంచాలని కోరుతూ హైదరాబాద్ రాజేందర్ నగర్ లో జరిగిన సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేంద్ర సింగ్ తోమర్ ను, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కలిశారు. ఇటీవల వంట నూనె ధరలు తగ్గించేందుకు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల నూనెల పై దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో వంట నూనె ధరలు కాస్తంత తగ్గి ప్రజలకు ఉపశమనం లభించింది, అయితే కేంద్ర ప్రభుత్వం దిగుమతి పూర్తిగా జీరో శాతానికి తగ్గించడం ద్వారా పామాయిల్ గెలల ధర తగ్గి రూ 13000 చేరుకుందని, తద్వారా ఆయిల్ ఫామ్ రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారికీ వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు ఆయిల్ గెలల ధర తగ్గడంతో రైతుల నష్టపోతున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం దిగుమతి సుంకాల నియంత్రించడానికి, మరియు దేశీయ రైతులను అవసరమైన విదేశీ పోటీ నుంచి రక్షించడానికి డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజంను రూపొందించాలని వివరించారు. దేశ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంటను ప్రవేశపెట్టిన సమయంలో రైతులకు ప్రోత్సాహాలు అందజేస్తానని హామీ ఇచ్చారని, కానీ ప్రభుత్వం ఎలాంటి ప్రోత్సాహాలు అందించకపోవడం, ఆయిల్ పంట ధర పెంచకపోవడం వల్ల దేశంలో 1,20,000 ఎకరాల్లో పంటను నరికి వేశారని వివరించారు. దేశంలో ఉన్న రైతులు ఇండోనేషియా మలేషియా రైతులతో పోటీ పడలేకపోతున్నారని, ప్రస్తుతం పామాయిల్ గెలల టన్ను ధర 13వేల రూపాయలు ఉన్నదని, ఎరువుల ధరలు పెరగడం ద్వారా ఈ ధర తో ప్రస్తుతం రైతులకు గిట్టుబాటు అవ్వట్లేదని, ఆ ధరను 19000 వేలు రూపాయలకు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పండించే ప్రధాన రాష్ట్రాల్లో రైతు సంఘాలను సంప్రదించలేదని, రైతు సంఘాలతో సమన్వయం చేసుకొని ధరలు నిర్ణయించాలని కేంద్ర రాష్ట్ర మంత్రులకు వివరించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర మంత్రి హరీష్ రావు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి ఆయిల్ ఫామ్ ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు ఆదర్శంగా ప్రభుత్వ విప్ రేగా

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వైనం

**మణుగూరు , జూన్ 17 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని వంద పడకల ఆసుపత్రి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక సాధారణ వ్యక్తి వలె వైద్య చికిత్స చేయించుకున్నారు, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రజలు మాత్రమే వైద్యం చేయించుకుంటాననేది జగమెరిగిన సత్యం అయినప్పటికీ ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యేగా ఒక విప్ గా స్థానంలో ఉన్నప్పటికీ వైద్యం చేయించుకోవడం పట్ల జిల్లా రాష్ట్రవ్యాప్తంగా వారి ప్రశంసలు పొందుతున్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని కనుక తాను చికిత్స కోసం ఏమాత్రం వెనకాడ కుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నారని తెలిపారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించాన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆయన తెలిపారు.



# సేవ చేయడం అదృష్టం

## ఏడూళ్ల బయ్యారం సీఐ రాజగోపాల్

**కరకగూడెం, జూన్ 17(మనం న్యూస్):** రాబీన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డీపీఎస్ పబ్లిక్ స్కూల్ నాచారం సహకారంతో మండలంలోని మారుమూల గ్రామాలైన అనంతారం, బర్లగూడెం, రఘునాథపాలెం ప్రాథమిక పాఠశాలలోని గిరిజన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఇతరత్రా వస్తువులను ఏడూళ్ల బయ్యారం సర్కిల్ సీఐ రాజగోపాల్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రాజగోపాల్ మాట్లాడారు. సమజానికి సేవ చేసే అవకాశం. రావడం చాలా గొప్ప అదృష్టమని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని, ఉద్యోగంతో పాటు సేవా కార్యక్రమాలు చేస్తున్న రాండ్ సంస్థ సభ్యులను అభినందించారు. రాడ్ సంస్థ సేవలు వెలకట్టలేనివని మారుమూల ప్రాంతాలలో ప్రజల అవసరాలను గుర్తించి తమ వంతు సాయంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షించదగినవని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఐ రాజారామ్, అనంతారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, రాబిన్ హుడ్ స్వచ్ఛంద సంస్థ వలంటీర్లు పాల్గొన్నాడు.



# ఎలక్ట్రిషియన్ పోస్టు కోసం దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం, జూన్ 17( మనం న్యూస్):** పట్టణం నందు గల తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల, కళాశాల యందు ప్లంబింగ్ కం ఎలక్ట్రిషియన్( పి సి ఈ) పోస్ట్ భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పదవ తరగతి పాస్ ఐటీఐ చేసి ఉండాలని, కనీసం రెండు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను బయో డేటా తో పాటు విద్యార్హత నకలు, ఆధార్ కార్డు నకలు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలను నేరుగా పాఠశాలలో ఈ నెల 19 నుండి 21 వరకు, పనిదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించగలరని కోరారు. ఇతర వివరాలకు 6300708074, 8897755453 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.



# ఎస్ హెచ్ఎంఎస్ పోర్టల్ అమలు పై సమీక్ష

## సమావేశం నిర్వహించిన సింగరేణి డైరెక్టర్లు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 (మనంప్రతినిధి) :** సింగరేణి ప్రధాన కార్యాలయం మంధన్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఐటి శాఖ వారు రూపొందించిన సింగరేణి హాస్పిటల్ మేనేజ్మెంట్ అమలు మరియు పనితీరు పై మెడికల్, పర్సనల్, ఫైనాన్స్, సేఫ్టీ మరియు ఐటి శాఖల అధికారులతో సింగరేణి డైరెక్టర్లు ఎన్ బలరాం, ఎన్వికే శ్రీనివాస్, జి వెంకటేశ్వర రెడ్డిలు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఎస్ హెచ్ఎంఎస్ పోర్టల్ అమలు మరియు పరితీరు పై చర్చించి తగు సూచనలు చేసారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు మాట్లాడుతూ, మొదటి దశ అమలులో భాగంగా ఔట్ పేషెంట్ / ఇన్ పేషెంట్ రిజిస్టర్లు, ల్యాబ్ రిపోర్టులు, పిఎంఈ, డైట్ డిస్ట్రిబ్యూషన్, వార్డ్ మేనేజ్మెంట్ వంటి ముఖ్యమైన వైద్య సేవలకు విస్తరించడం జరిగిందని అన్నారు. రెండవ దశలో ఐఎంఇ దీర్ఘకాలిక వ్యాధులు, ఓటి సర్వీసు, ఉద్యోగి మరియు కుటుంబ సభ్యుల ఫోటో మరియు ఆధార్ లింకేజీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్, మెడికల్ కార్డ్ రినివల్ కూడా ఆన్లైన్ పద్ధతిలో చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, రిఫరల్ విస్తరించడానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో సిఎంఓ బివి రావు, జిఎం సేఫ్టీ గురవయ్య, జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె బసవయ్య, జిఎం పర్సనల్ ఐఆర్పిఎం ఎం కుమార్ రెడ్డి, ఏజిఎం ఎంఎస్ వెంకయ్య, జిఎం హెచ్ఆర్డి బిహెచ్ వెంకటేశ్వర్లు, జిఎం ఐటి రామ్ కుమార్, డిజిఎం పర్సనల్ కె శ్రీనివాసరావు, డిజిఎం ఐటి హరిశంకర్ రావు, డాక్టర్ శ్రీనివాసరావు, తదీతరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నామినల్ ధరతో ఉపాధ్యాయులకు ఇండ్ల ప్లాట్లు కేటాయించాలి

**భద్రాచలం ,జూన్ 17 (మనం న్యూస్):** ఏజేన్సీ జిల్లా యైన భద్రాద్రి కొత్తపుండం భూములకు టైటిల్ డీడ్ లేక, సరియైన హక్కులు లేకుండా పోవడంతో జిల్లా ఇళ్ళు నిర్మించుకుకొను వారికి బ్యాంకు లోను రాకపోవడంతో ఇంటికల నెరవేరక తీవ్రమైన వేదనతో వున్న జిల్లా ఉపాధ్యాయులకు ప్రభుత్వం నామినల్ ధరతో ఇండ్ల ప్లాట్లు కేటాయించాలనీ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ది. వెంకటేశ్వర రావు. రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ రోజు భద్రాచలం, దుమ్ము గూడెం,చర్ల, అశ్వాపురం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల అత్యావసర సమావేశం ఎం పి పి ఎస్ కొర్రాజుల గుట్ట పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే సాధారణ ఎన్నికలలోపు ప్రభుత్వం ఇండ్ల ప్లాట్ల కేటాయింపు జరపాలని, మండల స్థాయిలో, డివిజనల్ స్థాయిలో, రిజిల్లా స్థాయిలో ఉపాధ్యాయులు ఉద్యమ కార్యచరణకు సిద్ధం అవ్వాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్ కు రాష్ట్ర నాయకులు కే. వెంకటేశ్వర్లు , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి. శ్రీనివాసరావుదశంబాబు. దేవాసింగ్, మహిళ డపాధ్యక్షు దేవి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హరితోత్సవం, విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**మహబూబాబాద్ జూన్ 17 (మనం ప్రతినిధి):** ఈనెల 19వ తేదీన తెలంగాణ హరితోత్సవం జూన్ 20వ తేదీన తెలంగాణ విద్యా దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులు ఆదేశించారు.శనివారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీన తెలంగాణ హరిత ఉత్సవం జూన్ 20వ తేదీన తెలంగాణ విద్యా దినోత్సవాలను పూర్తి అవగాహనతో నిర్వహించేందుకు అదనపు కలెక్టర్ అభిలాష అభి నవ్ తో కలిసి కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన తెలంగాణ హరితోత్సవం అలాగే 20వ తేదీన విద్యా దినోత్సవం కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాలని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.హరితహారం లో మొక్కల పెంపకం అందుకు తీసుకున్న చర్యలు ప్రజలకు వివరించాలని నర్సరీల ఏర్పాటు తెలియజెప్పాలని పల్లె ప్రకృతి వనం గ్రామాలకే తలమానికంగా నిలిచాయని అర్థమయ్యేలా వివరించాలన్నారు గత ఐదేళ్ల క్రితం మొక్కలు లేని ప్రాంతం ప్రస్తుతం మొక్కలు ఉన్న ప్రాంతం ప్రజలకు చూపించాలన్నారు మొక్కల పెంపకానికి ఆసక్తి చూపిన అధికారులతో పాటు నిత్యం పరిరక్షిస్తూ వాటి పోషణ బాధ్యతగా తీసుకున్న వన సేవకులను కూడా అభినందించాల్సిన అవసరం ఉందన్నారు మున్సిపాలిటీలలోనూ అటవీ శాఖలోనూ అధికారులు స్క్రీన్స్ ఏర్పాటు చేసి ప్రదర్శింప చేయాలన్నారు నర్సరీలను పల్లె ప్రకృతి వనాలను అందంగా అలంకరించాలని మామిడి తోరణాలు కట్టాలని రంగోలి ముగ్గులు వేయాలని కలెక్టర్ తెలియజేశారు. గ్రామస్థాయిలోను మండల స్థాయిలోనూ వివిధ సంస్థలలో కూడా ఉత్సవాలుగా నిర్వహించాలన్నారు. బయ్యారం మండలంలో రామచంద్రపురం పల్లె ప్రకృతి వనం అవార్డుకు ఎంపిక అయినందుకు మండల ఎంపీడీవో చలపతిరావు పంచాయతీ సెక్రటరీ సిబ్బందిని వన సేవకును కలెక్టర్ అభినందించారువిద్యా దినోత్సవ నిర్వహణపై కలెక్టర్ పలు సూచనలు చేశారు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలో గ్రామస్థాయిలో ఉదయం ఏడున్నర నుండి 8:45 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని జాతీయ పతాకాలు ఎగురవేయాలి అన్నారు మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాల అభివృద్ధి పనులను తెలియజేయాలన్నారు. గిరిజనోత్సవంను తండాల్లో గూడెంలలో ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా అధికారులందరినీ కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా మున్సిపాలిటీలో జంక్షన్ల అభివృద్ధి పెయింటింగ్ అవెన్యూ ప్లాంటేషన్ వంటివి విజయవంతంగా నిర్వహించడంతో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకోవడం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు మున్సిపాలిటీ అధికారులు అందరినీ కలెక్టర్ అభినందించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు 21 రోజులలో 16 రోజులు విజయవంతంగా నిర్వహించుకున్నామని మిగిలిన ఐదు రోజులు కూడా ప్రణాళికబద్ధంగా చేపట్టి విజయవంతంగా ముందుకు పోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పీ సీఈవో రమాదేవి డి ఆర్ డి ఏ పి డి సన్యాసయ్య పంచాయతీ అధికారి నర్మద దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హితమే సర్కార్ అభిమతం

## – జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



**తొర్రూరు, జూన్ 17 (మనం న్యూస్):** గిరిజన హితమే సర్కార్ అభిమతమని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు.శనివారం మండలంలోని అమర్ సింగ్ తండా, పెద్ద మంగ్యా తండా, టీక్యా తండా, బోజ్యా తండా, కొమ్మనపల్లి తండా, హచ్చు తండా, దుబ్బ తండా, సోమారపు కుంట తండా, గుడిబండ తండా, జీకే తండాల్లో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన ఉత్సవాలు నిర్వహించారు.ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో బోగు బండార్ పూజ(సంత్ సేవాలాల్ జయంతి రోజు చేసే పూజ)చేసి జాతీయ జెండాను ఎగురువేసారు. అనంతరం గ్రామాభివృద్ధికి సంబందించిన నివేదిక చదివి ఆ గ్రామంలో ఐదుగురు పెద్దలను సన్మానించారు.ఆయా తండాల్లో నిర్వహించిన సమావేశాల్లో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, గిరిజన సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు ధరావత్ జైసింగ్, మంత్రి వ్యక్తిగత సహాయకుడు బానోత్ భాస్కర్ లతో కలిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడారు.ఏళ్ల తరబడి ఏదో ఒక గ్రామపంచాయతీకి ఆవాసంగా, ఇతరుల ఏలుబడిలో ఉన్న తండాలు నేడు అస్థిత్వ పతాకను ఎగురవేస్తున్నాయన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి నిధుల వరద పారిస్తుండడంతో ప్రగతి పరుగులు తీస్తున్నదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడగా, బీఆర్ఎస్ సర్కారు అన్ని విధాలా బాధ్యతగా భరోసా కల్పిస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సమగ్ర వికాసానికి పాటు పడుతున్నదని, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాల్లో రిజర్వేషన్ల పెంపు, గురుకులాలు, గృహవినియోగానికి ఉచిత కరెంట్తో గిరిజనుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నదన్నారు.ఐదు వందల జనాభా ఉన్న అన్ని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ఏళ్లుగా పోరాటం చేస్తున్న గిరిజనుల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి జీపీలో పంచాయతీ భవనానికి రూ.20లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, తండాలకు బీటీ, సీసీ రోడ్లు కల్పించబడ్డాయని, గిరిజనుల వికాసానికి ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ నుంచి వేలాది కోట్లు వెచ్చిస్తున్నారని గుర్తు చేశారు.విద్యా, ఉద్యోగాల్లో తమ రిజర్వేషన్ పెంచాలనేది ఎప్పటి నుంచో గిరిజనుల డిమాండ్ అని, దీన్ని సైతం గత పాలకులు పట్టించుకోలేదన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రమేర్పడ్డాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం 6శాతమున్న రిజర్వేషన్ను 10శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. కరెంట్ బిల్లుల భారం తగ్గించేందుకు ఉచితంగా 101 యూనిట్ల విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఆయా తండాల సర్పంచులు హపావత్ సురేష్, జాటోత్ శారద రమేష్,లకావత్ శోభన యాకూబ్,జాటోతు కౌసల్య బోజు నాయక్, మాలోతు కాలు నాయక్, పాడ్య రమేష్, గుగులోతు సరస్వతి, అచ్చమ్మ సోమ్లా నాయక్, బానోతు యాకమ్మ, విజయ్ కుమార్,ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు భూక్య శంకర్ నాయక్, భూక్య ఠాగూర్, అమర్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు భానోత్ శీను,రాజు, లెనిన్, నీరజ,అరుణ్,మాధవి, అంగన్వాడి టీచర్లు,తండా పెద్దలు పాల్గొన్నారు.





# సామాజిక సేవల్లో మహిళల భాగస్వామ్యం కీలకం

## సేవా తరుణి కార్యక్రమాలు అభినందనీయం

## లయన్స్ క్లబ్ గవర్నర్ పరశురాములు

## అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువుల పంపిణీ

**తొర్రూరు, జూన్ 17 (మనం న్యూస్):** సామాజిక సేవా కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమైందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశు రాములు అభిప్రాయ పడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు వజినపల్లి దీప ఆధ్వర్యంలో శనివారం అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువులను పంపిణీ చేయగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలోని అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు సామాజిక సేవలో కూడా తమ వంతు భూమికను పోషిస్తున్నారని చెప్పడానికి లయన్స్ క్లబ్ సేవా తరుణి వారు చేపట్టిన కార్యక్రమాలే నిదర్శనంగా నిలిచాయన్నారు. ఏడాది కాలంలో సుమారు 120 కి పైగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది అవసరార్థులకు అండగా నిలిచారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో ప్రధాన క్లబ్ లతో పోటీపడి సేవా ఒరవడి కొనసాగించారని, క్లబ్ లోని సభ్యులందరి సహకారంతో వారి జన్మదినోత్సవాలు, వివాహ దినోత్సవ సందర్భంగా పది మందికి ప్రయోజనం చేకూరే సేవా కార్యక్రమాలను చేపట్టడం ఆదర్శనీయమని కొనియాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లలందరికీ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సూచించారు. మహిళలంతా కలిసి ఒక బృందంగా ఏర్పడి సామాజిక అవసరాలకు తగిన సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ రేవూరి వెంకన్న, జిల్లా బాధ్యులు చంద్రగిరి ప్రసాద్, బజాజ్, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, రీజియన్ కార్యదర్శి దామెర సరేశ్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, పూర్వ అధ్యక్షులు డాక్టర్ వి. శారద, డాక్టర్ ఎస్. నాగవాణి, రేవూరి శ్రీదేవి, తుమ్మూరు శ్రీదేవిరెడ్డి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ భోగ్ భండారో

## – లచ్యతండాలో పాల్గొన్న ఎంపీపీ



**మరిపెడ, జూన్ 17(మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మండలం ధర్మారం లచ్య తండ గ్రామ పంచాయితీలో గిరిజనోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక వద్ద నిర్వహించిన భోగ్ భండాలో కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బానోతు భిక్కు గారి ఆధ్వర్యంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా నెరవేరని గిరిజనుల కలలను సీఎం కేసీఆర్ దశాబ్ద కాలంలో నెరవేర్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.